సైంటిఫిక్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం 25 నవంబర్ 2025

స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లలో అవినీతికి చెక్

బి .కొత్తకోట నవంబర్ 24 ప్రభాతవార్త :

సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో రైతులు, వినియోగదారులు స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకుంటే అవినీతి జరిగే ఆస్కారం ఉండదని సబ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి రామలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె బి కొత్తకోట సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బి. కొత్తకోట కార్యాలయంలో రిజిస్ట్రేషన్లకు అధికంగా కమిషన్లు వసూలు చేస్తున్నట్లు, బయట వ్యక్తులు కార్యాలయంలో చక్రం తిప్పుతున్నట్లు సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చిన సందర్భంగా డిఐజి రామలక్ష్మి కార్యాలయంలో రికార్డులు పరిశీలనతో పాటు పలువురిని ప్రశ్నించి ఆరా తీశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎలాంటి అవినీతి జరిగినట్లు విచారణలో వెల్లడైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తమ భూముల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు ముందస్తు ఫ్లాట్ బుకింగ్ చేసుకుంటే అవినీతి జరిగే ఆస్కారం ఉండదని దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కలిగి ఉండాలని మీడియా సైతం స్లాట్ బుకింగ్ కార్యక్రమం పై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఆమె వెంట బి .కొత్తకోట సబ్ రిజిస్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభం

మదనపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త

మదనపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిటి ఎంలో రాష్ట్ర 69వ స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయని ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్రం లోని 13 జిల్లాల నుండి నాలుగు నెలల నుండి క్రీడాకారులు కోచులు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమాన్ని రాష్ట్ర అబ్జర్వర్ వర్మ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి డాక్టర్ ఎస్ బాబు అన్నమయ్య జిల్లా కార్యదర్శి నాగరాజా, అడ్మిన్ సెక్రటరీ ఝాన్సీ రాణి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూల నుండి విచ్చేసిన క్రీడాకారులు, కోచ్, మేనేజర్లు ఉపాధ్యాయులు అన్సర్ భద్రయ్య రమేష్ శివశంకర్ నరేష్ మొయినుద్దీన్ భారతి లత వరలక్ష్మి ఉమాదేవి ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి

వినతులను స్వీకరిస్తున్న కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వినతులను స్వీకరిస్తున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

కడప, నవంబర్ 24 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిరక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

రాయచోటి, నవంబర్ 24 : ప్రభాతవార్త

రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,జి ఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, సర్వే, ఏడి భరత్ కుమార్ ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. డివిజన్,నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించినమండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలి పారు.జిల్లా లో డిసెంబర్ 3 వరకు వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులకు, ప్రజలకు అప్రమత్తం చేసి ఇలాంటి ప్రాణ పంట నష్టం జరగకుండా చూడాలని వారికి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.

రాయచోటికి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అభివృద్ధి చేసింది శూన్యం

15 నెలల్లో అభివృద్ధి చేసి చూపించాం : మంత్రి

రాయచోటి నవంబర్ 24 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిచి రాయచోటి అభివృద్ధి చేసింది ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రాయచోటిని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామన్నారు. 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చేయలేని అభివృద్ధి పనులను కేవలం 15 నెలలోనే అభివృద్ధి చేసి చూపించామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నాలుగు పర్యాయాలు గెలిచి 15 సంవత్సరాలు రాజ్యమేలీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిపించిన నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా గాలికి వదిలేసి ఈరోజు ప్రజలపై కపట ప్రేమను వలకపోస్తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు చేసి ఉంటే కేవలం 11 స్థానాలకి ఎందుకు పడిపోయారని ? ప్రజలకు మేలు చేసి ఉంటే మీ బ్రతుకు ఇలా ఉండేదా అంటూ వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎప్పుడు ప్యాలెస్ నుంచి బయటికి రాని మీ నాయకుడు నాలుగు గంటల పర్యటన పేరుతో మామిడి పంటను నేలపాలు చేసి ట్రాక్టర్లతో తొక్కించి రైతులను అవమానించలేదా అంటూ ప్రశ్నించారు.175 నియోజకవర్గాలలో భూ లెక్కలు !! భూ రికార్డులు తారుమారు చేసిన చరిత్ర 2019-2024 మధ్యకాలంలో మాత్రమే జరిగిందని మంత్రి అన్నారు. కేవలం అన్నమయ్య జిల్లాలో మాత్రమే ఫ్రీ హోల్డ్ పేరుతో మీకు అడుగులకు మడుగులు వచ్చిన మీ నాయకులకు అలాగే మీకు కప్పం గట్టిన వారి పేర్ల మీద మరియు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్లు చేయించలేదా ? అంటూ ప్రశ్నించారు. భూ రికార్డులు తారుమారు చేసిన విషయంలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై మంత్రిగా తాను కట్టుబడి ఉన్నానని తగిన సాక్షాదారాలు అందిస్తే జిల్లా కలెక్టర్ ద్వారా విచారణ చేయించడానికి తాను సిద్ధంగా ఉన్నానని సవాలను స్వీకరించడానికి మాజీ ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారా ? అంటూ మంత్రి ప్రశ్నించారు.అలాగే నారాయణ రెడ్డి గారి పల్లె వద్ద గల జగనన్న కాలనీలో రెండు లక్షలు విలువ చేసే భూమిని 50 లక్షల కు ప్రభుత్వానికి అమ్ముకున్నారని.. జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలను రుజువు చేయడానికి మంత్రిగా తాను జగనన్న కాలనీకి రావడానికి సిద్ధంగా ఉన్నానని.. తన సవాల్ ను స్వీకరించి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నువ్వు రావడానికి సిద్ధమా ? అంటూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు

కల్వర్టులు మాయం

- కల్వర్టుల స్థానంలో వెలసిన భవనాలు
- అధికారుల నిర్లక్ష్యం వలన కబ్జాకు గురి
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులు

బద్వేలు, నవంబర్ 24, ప్రభాతవార్త:

బద్వేలు అంటేనే కబ్జాలకు అడ్డాగా మారిన విషయం ప్రతి ఒక్కరికీ తెలిసిందే. ప్రభుత్వ స్థలాలు మొదలుకుని చెరువులు, కొండలు సైతం ఆక్రమించి కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే కాకుండా వర్షపు నీరు, మురికి నీరు వెళ్లే కల్వర్టులను సైతం కబ్జాకు గురికాకుండా ఆనవాళ్లే కనపడకుండా మాయం చేశారు. కబ్జా అంటే బద్వేలు అడ్డాగా చూసిన గత ప్రభుత్వంలో నాయకులు, కబ్జాదారులు నేడు కూడా అదే ధోరణిలో ప్రభుత్వ స్థలాలపై కన్నేసి ఆక్రమణకు గురిచేస్తున్నారు. పేదవాడు ఒక సెంటు స్థలం ఆక్రమిస్తేనే పరుగులు పెట్టి క్రింది స్థాయి నుంచి అధికారుల వరకు చర్యలు తీసుకునేవారు ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారో తెలియడంలేదు. బద్వేలులోని నాలుగు రోడ్ల రహదారిలో ఏ రోడ్డుకు వెళ్లినా రెండు, మూడు కల్వర్టులు ఉండేవి. ఇప్పుడు ఒక్క కల్వర్టు కూడా లేకుండా వాటిపైన నిర్మాణాలు చేపట్టి దర్జాగా కబ్జాలు చేస్తున్నారు. ఇంతజరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప కబ్జాకు గురైన కల్వర్టులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచన లేకపోవడం శోచనీయం. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి చెందిన నాయకులు కల్వర్టులను కబ్జాకు గురిచేసి వాటి స్థానంలో నివాసాలు ఏర్పరుచుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే మాకు పత్రాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా కల్వర్టులు మావి అని చెప్పడం దురదృష్టకరం. వాన నీరు, వరదనీరు, డ్రైనేజీ నుంచి వెళ్లే నీళ్లు లాంటివి వెళ్లేందుకు ఒకప్పుడు రోడ్లు వేసేటపుడు చిన్న కాలువలు ఉన్న వాటిని పటిష్ట పరిచి వాటిపై బ్రిడ్జిలు ఏర్పాటుచేసి కల్వర్టుగా మార్చి పట్టణం పెరుగుతున్న తరుణంలో వర్షపునీరు, డ్రైనేజీ నీరు నిలువకుండా కల్వర్టులను అదికారులు ఏర్పాటు చేశారు. పట్టణం పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు మీద ఉన్న కల్వర్టులు కోట్ల రూపాయలు విలువ పలుకుతుండడంతో వాటి స్థానంలో అదికారులను మభ్యపెట్టి నాయకులు కల్వర్టులను మాయం చేస్తున్నారు. కల్వర్టులకు పట్టాలు ఏవిధంగా పుడతాయో ఇచ్చిన అధికారులు మరియు తీసుకున్నవారికే తెలియాలి. ఏ కల్వర్టు దగ్గరకు వెళ్లినా మాకు హక్కు ఉందని చెబుతున్నారంటే దీని వెనుక అధికారుల హస్తం లేకుండానే ఇంత దర్జాగా చెప్పగలరా ఒక్కసారి అధికారులే ఆలోచించి మాయమవుతున్న కల్వర్టులపై దృష్టిపెట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు. అలా నీరు వెళ్లే కల్వర్టులు మాయమైతే భవిష్యత్తులో హైదరాబాదు, బెంగుళూరు లాంటి ప్రదేశాల మాదిరి వర్షాలు వచ్చాయంటే ఆ నీరంతా ఇళ్ల చుట్టు చేరి నీటిలో గృహాలు ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రకృతికి విరుద్ధంగా ఏం చేసినా కష్టమే అనే విషయం ఇప్పుడు పక్క రాష్ట్రాలలో జరుగుతున్న పరిస్థితులను చూస్తే అర్థమవుతున్నా ఇక్కడ అదికారులు మాత్రం మాయమైన కల్వర్టుల గురించి పట్టించుకోవడం లేదు. ఇటు రెవెన్యూ, ఇరిదేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు బద్వేలులో కల్వర్టులన్ని మాయమవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

కబ్జాకు గురవుతున్న కల్వర్టు

పట్టుబడ్డ చైన్ స్నాచింగ్ గ్యాంగ్

- నలుగురు అరెస్ట్, రూ.15 లక్షల సొత్తు స్వాధీనం

నిందితులను చూపుతున్న దృశ్యం

పీలేరు కె.వి పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:

జిల్లా పోలీసు శాఖ దోపిడీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసి, భారీ సొత్తును స్వాధీనం చేసుకుంది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌ను అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి మీడియా సమావేశంలో వివరించారు. రాయచోటి డీఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్ పర్యవేక్షణలో, కలకడ సీఐ బి. లక్ష్మన్న, కె.వి. పల్లి ఎస్ఐ యం. చిన్న రెడ్డప్ప, కలకడ ఎస్ఐ బి. రామాంజనేయులు నేతృత్వంలోని బృందం సోమవారం తెల్లవారుజామున 8.00 గంటలకు కె.వి. పల్లి మండలం తిమ్మాపురం క్రాస్ వద్ద నిందితులను పట్టుకుంది. ఈ ఘటనపై కె.వి. పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కుంచెపు పురుషోత్తం (A1), 28, కూలీ తీతవగుంటపల్లి, కె.వి. పల్లి మండలం, పూజారి శంకరయ్య (A2), 26, కూలీ తీతవగుంటపల్లి, కె.వి. పల్లి మండలం, కుంచెపు మోహన్‌బాబు (A3), 27, వెటర్నరీ అసిస్టెంట్ - కె. దొడ్డిపల్లి పంచాయతీ, కలకడ మండలం (ప్రభుత్వ ఉద్యోగి), బండి బాలాజీ (A4), 28, కూలీ - తీతవగుంటపల్లి, కె.వి. పల్లి మండలం, వీరిలో A3 అయిన మోహన్‌బాబు ఉద్యోగాన్ని వదిలి నేరాలకు పాల్పడడం పోలీసులను కూడా ఆశ్చర్యానికి గురి చేసింది. వీరు సంబేపల్లి, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, కె.వి.పల్లి పరిసర ప్రాంతాల్లో ఒంటి మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లు చేస్తూ జిల్లాలో భయం సృష్టించిన వీరు, ఇటీవల నవంబర్ 10వ తేదీ రాత్రి బట్టల వ్యాపారిని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ప్రాణహాని బెదిరింపులతో దోపిడీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. వీరి వద్ద నుండి 6 బంగారు చైన్లు - 140 గ్రాములు (రూ. 15 లక్షల విలువ) నగదు రూ. 40,150, 4 మోటార్ సైకిళ్లు, 4 సెల్ ఫోన్లు, 15 చీరలు, స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు అధికారులు తెలిపారు. నేరాలను అరికట్టడంలో పోలీసుల ప్రతిభను అభినందించిన అదనపు ఎస్పీ వారికి నగదు బహుమతులను అందజేశారు. జిల్లాలో నేరానికి ఎలాంటి చోటు లేదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

రామసముద్రం మండల యువతి బెంగళూరులో హత్య

రామసముద్రం నవంబర్ 24ప్రభాతవార్త

మండలంలోని బిక్కింవారి పల్లె కు చెందిన యువతి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో హత్యకు గురైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యుల వివారాలమేరకు భిక్కింవారి పల్లెకు చెందిన రెడ్డెప్ప రెండవ కుమార్తె దేవిశ్రీ 21 పై చదువులు కోసం కర్ణాటక బెంగళూరులోని ఓ ప్రవేట్ కాలేజీలో బిబిఎం చదువుతూ పెయింగ్ గెస్ట్ హాస్టల్ లో ఉంటోంది. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పెద్ద కొండామర్రి గ్రామానికి చెందిన యువకుడు ప్రేమ వర్ధన్ ఆదివారం బెంగళూరు వెళ్లి దేవిశ్రీ స్నేహితురాలు రూముకు దేవిశ్రీని పిలిపించుకున్నాడు.వీరి ఇద్దరినీ రూములో వదిలి స్నేహితురాలు వెళ్ళిపోయింది.దేవిశ్రీ ,,ప్రేమ వర్ధన్ మధ్య ఏమి జరిగిందో తెలియదు కాని ప్రేమ వర్ధన్ దేవిశ్రీ ముఖముపై దిండు అదిమిపెట్టి ఊపిరాడకుండా చేసి దేవిశ్రీ నీ చంపేసి పారిపోయాడు..విషయం తెలుసుకున్న దేవిశ్రీ కుటుంబసభ్యులు బెంగళూరు వెళ్లి అక్కడి పోలీసులకు సమాచారం అందించి కేసు నమోదు చేయించారు..దేవిశ్రీ పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. జీవనోపాది కోసం పై చదువులకు వెళ్లిన కూతురు జీవక్షవంలా తిరిగిరావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సంఘటనా స్థలం కర్ణాటక కావడంతో ఏ పి హోం మంత్రి చొరవ తీసుకొని తన కూతురుకు పట్టిన గతి వేరొకరికి పట్టకుండా నిందితున్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని దేవిశ్రీ తల్లిదండ్రులు కోరుతున్నారు.

నకిలీ మద్యం కేసులో పోలీస్ కస్టడీకి 5మంది నిందితులు

మదనపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

నకిలీ మద్యం తయారు కేసులో ఐదు మంది నిందితులను సోమవారం ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ములకల చెరువు నకిలీ మద్యం తయారు కేసులో నిందితులు అష్రఫ్, బాలాజీ, సుదర్శన్, చైతన్య బాబు, శ్రీనివాసరావు లను పోలీస్ కస్టడీ తీసుకొని విచారణ చేపడుతున్నారు. తొలిత నిందితులను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అనంతరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. మలకలచెరువు ఎక్సైజ్ పోలీసులు, సిట్ అధికారులు ఆధ్వర్యంలో నిందితులను విచారిస్తున్నారు. ములకలచెరువు నకిలీ మద్యం తయారు కేసు రాష్ట్రంలో సంచలనం లేపిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణలో మద్యం తయారీ కేంద్రంలో పోలీసులు కు లభించిన డైరీ, సెల్ఫోన్ కాల్ డేటా, నకిలీ మద్యం క్రయవిక్రయదారుల సంబంధించి వివరాల మేరకు 36 మంది నిందితులు ఉన్నట్టు గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. వారిలో ఇప్పటికే 20 మందిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు, మిగిలిన వారి కోసం గాలింపులు చేస్తున్నారు. ఈ కేసును సిట్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు. బెల్టు షాప్‌లకు సరఫరా చేసిన వివరాలు, ప్రధాన నిందితుడు జనార్దన్ రావు, తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్రారెడ్డితో ఉన్న ఆర్థిక లావాదేవీలు పలు కీలక విషయాలపై పోలీసులు నిందితులను విచారించినట్లు తెలిసింది.

మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

కడప క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సోమవారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్ లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

కడప క్రైం, నవంబరు 24, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

అన్నదాతకు అండ కూటమి ప్రభుత్వం

బద్వేలు, నవంబర్ 24, ప్రభాతవార్త

బద్వేల్ మండలం తిరువెంగళాపురం పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామంలో సోమవారం నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు అందాయా? ఇంకా ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా? ప్రభుత్వం అందజేస్తున్న రైతు పథకాల ప్రయోజనాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై ప్రత్యక్షంగా స్పందనలు సేకరించారు. కార్యక్రమంలో ఏ పీ ఆర్ డీ సి స్టేట్ డైరెక్టర్ సాధన కారి రంతు, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఎల్ఎస్‌పి చైర్మన్ రమణారెడ్డి, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా, వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీందర్ రెడ్డి, బద్వేల్ పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, కాశినాయన మండలం సొసైటీ అధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి, పోరుమామిళ్ల మండలం సొసైటీ అధ్యక్షుడు కల్లూరు కృష్ణారెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

ట్రెజరీ అధికారి రవి శేఖర్

రాజంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త

2026 సంవత్సరం కు గాను ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ ను అందజేయాలని అసిస్టెంట్ ట్రెజరీ అధికారి రవి శేఖర్ ఒక ప్రకటనలో కోరారు.ఇందులో బాగంగా జనవరి 1 తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. రాజంపేట డివిజన్ ట్రెజరీ కార్యాలయంలో దీనికోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.అలాగే జీవన్ ప్రమాన్ దరఖాస్తు ద్వారా వారి లైఫ్ సర్టిఫికెట్ ఎక్కడి నుంచి అయినా చేసుకోవచ్చు అన్నారు. పెన్షనర్లు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాళన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్లు, అసోసియేషన్ వారు కూడా రాజంపేట హోమ్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి పిచ్చయ్య కోరారని తెలిపారు.

రైతన్నకు నేస్తం... కూటమి ప్రభుత్వం...

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్ రాజు

రాజంపేట, నవంబర్24 ప్రభాతవార్త

ప్రతి రైతుకు పెట్టుబడి సాయంతో పాటు మద్దతు ధర కల్పిస్తూ,అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన లాంటి పథకాలతో రైతులకు అండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు.సోమవారం రాజంపేట మండలం వరదయ్యగారి పల్లె

రైతులను ఆదుకోవాలని ప్రార్థనలు

కేవీ పల్లె నవంబర్ 24 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని రైతులను ఆదుకోవాలని వేడుకుంటూ మైనారిటీ నాయకులు సోమవారం కడపలోని అమీన్ పీర్ పెద్ద దర్గాలో ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు పెద్ద దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటలు తమ ఆశలపై నీళ్లు చల్లడంతో రైతులు దిగులతో చతికిలబడ్డారని ఉన్నారు. ఈ కష్ట సమయంలో అన్నదాతను ఆదుకునేందుకు ప్రభుత్వాలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని దర్గాలో ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, అమీన్ పీర్, సమీ తదితరులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం అంతా శుభ్రం

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల టౌన్ 4వ సచివాలయం దగ్గర మూడు వీధులు సంబంధించిన రోడ్డు చెత్తాచెదారం అంతా ఉంటే కోట వీధికి చెందిన టిడిపినాయకుడు గాలి మురళి రితీష్ రెడ్డికి తెలిపారు. రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జేసీబీ ట్రాక్టర్లు ద్వారా పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

స్వామివారికి ఘనంగా పూజలు

రామసముద్రం నవంబర్ 24ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలిసిన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయ శుద్ధి చేసి చంద్రశేఖరస్వామి, పార్వతి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి ని దర్శించు కున్న భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో చింతల వెంకటమ్మ కుటుంబ సభ్యులు ఆలయంలో అన్న దానం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న నారేపల్లె బాబు రెడ్డి చింతల వెంకటమ్మ, రామచంద్రారెడ్డి, మనోహర్ రెడ్డి సాయి తదితర భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక శిబిరం

పెండ్లిమర్రి, నవంబరు 24, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంప్ ఈనెల 23 నుంచి ఈనెల 29 వరకు జరుగుతుందని ప్రిన్సిపల్ ఇందిరా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సమైక్యనగర్‌లోని ప్రాథమిక పాఠశాల నందు స్వచ్ఛ భారత్ క్లీన్ అండ్ గ్రీనింగ్ మొక్కలు నాటడం ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రాంగణం చుట్టూ నీటి గుంతలు పూడ్చి పిచ్చిమొక్కలు ఏరివేసి కొత్త మొక్కలు నాటి పాఠశాలను పచ్చదనంతో సుందరీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రైతన్న - మీ కోసం

పెండ్లిమర్రి, నవంబరు 24, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం చెన్నంరాజుపల్లి గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏవో సుమంత్‌రెడ్డి రైతులనుద్దేశించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సబ్సిడీ పరికరాలు కావాలని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు పంచ సూత్రాలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం పైన పథకాలపై అవగాహన కల్పించారు. పాడి పశువులపై రైతులు అవగాహన కల్పించారు. పథకాలన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువైద్య రెవెన్యూ వ్యవసాయంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వేధింపులపై ఫిర్యాదు

మదనపల్లిక్రైమ్, నవంబర్ 24 ప్రభాతవార్త.

సోషల్ మీడియా ద్వారా తనపై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మదనపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో 30 మంది పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులుగా పేర్కొంటున్న వ్యక్తులు సోషల్ మీడియా వేదికల ద్వారా తనను నిరంతరం వేధిస్తున్నారని, . వారి చర్యల కారణంగా తాను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవడంతోపాటు, తన వ్యక్తిగత ఖ్యాతి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అనుచితమైన భాషను ఉపయోగిస్తురని ఆరోపించారు. అంతేకాకుండా, ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తుల్లో కొందరు రౌడీ షీటర్లు అని, వీరికి అంగళ్లు వద్ద నారా చంద్రబాబు నాయుడు గారిపై జరిగిన దాడిలో కూడా హస్తం ఉందన్నారు. వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలపై సూచనలు ఇచ్చిన సిఐ

బద్వేలు, నవంబర్ 24, ప్రభాతవార్త

బద్వేల్ రూరల్ పరిధిలోని మడకలవారిపల్లె వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన నేషనల్ హైవే 67 రహదారిని సోమవారం సిఐ కృష్ణయ్య పరిశీలించారు. మడకలవారిపల్లె సమీపంలోని నేషన్ హైవే 67 బైపాస్ రోడ్డులో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు వద్ద నేషనల్ హైవే సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

శ్రీవరదరాజస్వామి ఆలయ భూములకు వేలం

చిట్వేలి, నవంబర్ 24, ప్రభాతవార్త:

స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ వరదరాజస్వామి ఆలయ భూములకు సోమవారం వేలం పాట నిర్వహించారు. దేవాదాయ శాఖ రాజంపేట కార్యనిర్వాహణ అధికారి వెంకటసుబ్బారెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంపాటలో రైతులు పోటాపోటీగా పాల్గొన్నారు. గతం కంటే 30,000 అధికంగా ఆదాయం లభించిందని అధికారులు తెలిపారు. గతంలో మూడు సంవత్సరాల లీజుకు గాను 18 ఎకరాల భూములకు రూ. 1,06,000లు ఆదాయం లభించగా, ఈ సారి నిర్వహించిన వేలంలో రూ. 1,36,700 లు ఆదాయం వచ్చింది. దీనితో శ్రీ వరదరాజస్వామి దేవస్థానానికి ఈ సారి రూ.30,700లు ఎక్కువ ఆదాయం లభించింది. ఇందువల్ల దేవాదాయ శాఖ ఈఓ ఎన్.వెంకట సుబ్బారెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో రైతులు, స్థానికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డిఎస్పిని కలిసిన చర్చి కమిటీ సభ్యులు

కలసపాడు, నవంబర్ 24 ప్రభాతవార్త:

కలసపాడు పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138వ వార్షికోత్సవంనకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ని తిరునాళ్ళకు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సోమవారం ఎస్పీజి చర్చి కమిటీ సభ్యులు కోరారు. ప్రతిష్ఠ పండుగ కు రావాలని ఆహ్వాన పత్రికను అందజేసి , సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి గురువులు ఆనంద్ కుమార్, చర్చి కమటీ సభ్యులు కిషోర్, పల్లవోలు కమలాకర్, ప్రవీణ్‌కుమార్ లు పాల్గొన్నారు.

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలి

దువ్వూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:

వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి, ఎంపిడిఓ సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గుడిపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డితో కలిసి రైతన్న మీకోసం బ్రోచర్ ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు మేలు జరిగే విధంగా 5 మార్గాల ద్వారా రైతుల కోసం వెళ్లాలని తెలిపారు. అందువల్ల ఈ ఐదింటిని రైతులకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా పంటల దిగుబడి, ధరలు, ఆధునిక పద్ధతులు, పాడి తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

సుండుపల్లి, నవంబర్ 24,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మంచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ నందు అన్నదాత సుఖీభవ రెండో విడుదలైన సందర్భంగా ప్రతి పల్లిలో ప్రతి రైతును కలిసి రైతులకు తెలుగుదేశం పార్టీఅమలు చేస్తున్న అన్ని పథకాల గురించి ప్రజలకు తెలియజేసిన మండల క్లస్టర్ కన్వీనర్ ఎల్ వి రమణ. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడిందని రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల క్లస్టర్ కన్వీనర్ రమణ, సుండుపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పేపల్లి చంద్రమోళి, బూత్ కన్వీనర్ మూడే జయచంద్రనాయక్, మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ హార్టికల్చర్ అసిస్టెంట్ రాధా రాణి ప్రకృతి వ్యవసాయసిబ్బంది రామాంజనేయులు, రాజు నాయక్ రైతులు పాల్గొన్నారు.

నిరుద్యోగభృతి చెల్లించడంలో ప్రభుత్వం విఫలం

బద్వేలు అర్బన్, నవంబర్ 24 (ప్రభాత వార్త):

కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిన మేరకు యువతకు నిరుద్యోగ భృతి చెల్లించడంలో విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు చిన్ని, శివకుమార్లు తెలిపారు. సోమవారం స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర దాటినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. అనేకమంది యువత ఉద్యోగాల కోసం కోచింగ్ల కు వెళ్లి తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యువతకు ఇస్తామన్న భృతి అందజేయాలని లేనిపక్షంలో నిరుద్యోగుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 24 ప్రభాత వార్త

స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల అలంకరించి 219 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవి స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు రేనాటి సూర్యుడు భరతమాత ముద్దుబిడ్డ రాయలసీమ పౌరుషాన్ని రగిలించిన కడప గడప బిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని యావత్ భారతావని పులకించే రీతిలో మన సిరిపురి నడిబొడ్డున రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టంగుటూరి మారుతి ప్రసాద్, శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ముడిమేల కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి వెంకట్రామిరెడ్డి, కార్యదర్శులు పద్మా వీరన్న, బేపారి జాకీర్ అహ్మద్, ఊటుకూరు జయప్రకాష్,అబ్బ గారి ఎర్రన్న, కోశాధికారి కోట ఓబులరెడ్డి,కార్యవర్గ సభ్యులు నంద్యాల వెంకట శివారెడ్డి, కే నాగముని రెడ్డి,ఎడవల్లి రమణయ్య, వై మహబూబ్ బాషా, ఎం విష్ణు నారాయణ యాదవ్, కమ్మరి మల్లికార్జున ఆచారి, ఎన్టీఆర్ వైద్య సేవల పాలక మండలి సభ్యుడు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి, రామానుజుల రెడ్డి, దస్తగిరి,గురు మోహన్ రెడ్డి,కృష్ణార్జున రెడ్డి,కందుల మునిరెడ్డి,డి ప్రతాప్ రెడ్డి,ఏరువ లక్ష్మిరెడ్డి, దాదు రామిరెడ్డి,మురుకుటి సూర్యనారాయణ రెడ్డి,తల్లు చేతన్, ఆదిత్య రెడ్డి,జి ప్రభాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కేఎస్ఎస్ఎన్ రెడ్డి, రామ గోవిందరెడ్డి, శేఖర్ రెడ్డి,రావు శ్రీ, బాబు రెడ్డి పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలలో జనాభా మేరకే

బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

కడప కార్పొరేషన్ నవంబర్ 24 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలనీ, రాష్ట్రవ్యాప్తంగా జనగణనతో పాటే సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించాలని కడప జిల్లా బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు బత్తలా లింగమూర్తి కోరారు. ఈ మేరకు సోమవారం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా సమగ్రంగా కులగలను జరిపించాలన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని సవరించి ఓబీసీ మహిళలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించాలి అన్నారు. ఓబిసి ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కడప జిల్లా బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గురుస్వామి, ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్, గౌరవ సలహాదారు సుంకేసుల ఖాదర్ భాష, క్రమశిక్షణ సలహా దారు కల్యా సుధాకర్, నగర్ కమిటీ ప్రధాన కార్యదర్శి గొడుగు హరికుమార్, నగర కమిటీ ఉపాధ్యాక్షులు సురేంద్ర, గొడుగు సూర్యుడు పాల్గొన్నారు.

వాటర్ గ్రిడ్ పథకం పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

పులివెందుల నవంబర్ 24 ప్రభాతవార్త :

పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం సంబంధించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని 8 కోట్లు ఖర్చు పెడితే పెండింగ్ పనులు పూర్తి అవుతాయి అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. సోమవారం పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 480 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 2021సంవత్సరం జూన్ నెలలో 299 గ్రామాలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి తాగునీరు అందించా లని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ కింద వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందన్నారు. పనులు కూడా త్వరగా పూర్తిచేయాలని ఉద్దేశంతో మెగా ఇంజనీరింగ్ సంస్థకు పనులు అప్పగించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో చెరవేగంగా వాటర్ గ్రిడ్ పనులు జరిగాయన్నారు మొదటి దశలో శరవేగంగా పూర్తి చేసారన్నారు. రెండవ దశలో నియోజకవర్గంగా వాటర్ గ్రిడ్ పథకానికి అవసరమయ్యే 188 ఓవర్ హెడ్ ట్యాంకర్లకు . 18214 వాటర్ సంపులు గాను ఎనిమిది ఆరు ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు గాను ఆరు పది గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్స్ ఆరు అలాగే 7 గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ ట్యాంకర్ల గాను 4 మొత్తం 225 నిర్మాణ పనులకు 204ను ఆధ్యాత్మిక సాంకేత పరికరాలతో 90 శాతం పనులు వివిధ దేశాల్లో ఉన్నాయన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో. అప్పటివరకు సక్రమంగా సాగిన పనులు నత్తనడకన సాగుతున్నాయి అన్నారు జగన్మోహన్ రెడ్డి హయాంలో 90 శాతం మేర పనులు సుమారు 300 కోట్ల పనులు కాంట్రాక్టర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్‌కు రావలసిన బకాయిలు చెల్లించకుండా మిగిలిన పనులు పూర్తి చేయకుండా నిరక్ష్యంగా వ్యవహరించడం సరి కాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క శాతం పనులు కూడా చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి తయారయ్యిందన్నారు. కేవలం 8 కోట్లు ఖర్చుపెడితే మిగిలిన పెండింగ్ పనులన్నీ పూర్తి అవ్వడం తో పాటు పూర్తిస్థాయిలో పులివెందుల మున్సిపాలిటీకి ప్రతి ఇంటికి తాగునీరు అందుతుందన్నారు. 299 గ్రామాలకు తాగునీరు అందించే బృహత్తర వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును పులివెందుల అర్బన్ ప్రాంతానికి నీటిని అందించే ప్రాజెక్టును చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగావ్యవహరించకుండా నిరక్ష్యంగా వీడి సంపూర్తిగా పనులు పూర్తి చేసి పులివెందుల ప్రాంత ప్రజలకు అంకితం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కోరుతున్నామన్నారు నిరక్ష్యంగా వ్యవహరించకుండా నిరక్ష్యంగా వీడి సంపూర్తిగా పనులు పూర్తి చేసి పులివెందుల ప్రాంత ప్రజలకు అంకితం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప కౌన్సిలర్ కోడి రమణ కిషోర్ భార్గవి . కనక వీరారెడ్డి చంద్రమోళి. ఖాదర్, కార్తీక్ సంపత్ మల్లికార్జున, పద్మనాభ రెడ్డి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్లును ఏర్పాటు చేయండి

పీలేరు నవంబర్ 24 ప్రభాతవార్త:

పీలేరు పట్టణంలో సామూహిక ప్రజా మురుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టీయల్ వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు పట్టణం అభివృద్ధి చెందుతున్న తరుణంలో వందలాదిమంది నిత్యం వివిధ పనులు పైన పీలేరు పట్టణానికి వచ్చే మహిళలు, వికలాంగులు ,వృద్ధులు , ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా మరుగుదొడ్లకు గతంలో కేటాయించిన స్థలాలను కొంతమంది ఆక్రమించుకున్నారని దీనిపైన సమగ్ర విచారణ జరిపి మురుగుదొడ్ల స్థలాలను సర్వే చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలందరి సౌకర్యార్థం ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై స్పందించిన ఆర్డీఎ ఆర్డబ్ల్యూఎస్ ఈ, డిపిఓని పిలిచి స్థలాలను పరిశీలించి మరుగుదొడ్లు ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకుడు బండి ఈశ్వర్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు

వేంపల్లె నవంబర్ 24 (ప్రభాతవార్త)

క్రీస్తు శకం 1857లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి అనగా సిపాయిల తిరుగుబాటుకు 10 ఏళ్ల ముందే ఆంగ్లేయుల ,ఈస్ట్ ఇండియా కంపెనీ దుష్టపాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన భారత తొలి స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లె లో స్వర్గీయ నరసింహారెడ్డి 219వ జయంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నరసింహారెడ్డి పోరాట పటిమ ,వీరత్వం ప్రతి తెలుగు వాడికి, ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం అన్నారు. నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ట పాలనపై పోరాటం సాగించాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లె మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశ, బ్యాంకు శ్రీనివాసులు, బద్రీనాథ్, రాఘవయ్య, రవి, ఐచర్ రమణ, వినయ్, దేవత నాగరాజు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె మండల సమాఖ్య వార్షిక సమావేశం

వేంపల్లె నవంబర్ 24 (ప్రభాత వార్తవార్త)

వేంపల్లె మండల సమాఖ్య వార్షిక సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో కులాయమ్మ తెలిపారు. ఈ సమావేశములో గత ఆర్థిక సంవత్సర ప్రగతి సమీక్ష చర్చించుట జరిగింది. ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్ట్ నిధుల ద్వారా జీవనోపాదులు మెరుగుపర్చుకోవాల్సిన అవసరాలు తెలియజేశారు. ప్రాజెక్ట్ కార్యక్రమాల ప్రగతి గురించి వివరించారు. అనంతరం పదాధికారుల ఎంపిక ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షురాలుగా నీలావతి, కార్యదర్శిగా లక్ష్మి దేవి, కోశాధికారిగా లక్షిప్రసన్న, ఉపాధ్యక్షురాలుగా శివకుమారి, ఉప కార్యదర్శి షబ్ నూర్ లను ఏకగ్రీవంగా ఈసీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గారు మాట్లాడుతూ ఎస్ హెచ్ జి సభ్యులు అందరూ పచ్చదనం పరిశుభ్రత పాటించి మండలానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఏపీఎమ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సభ్య రాలు జీవనోపాదులు పెంపొందించు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాట్లాడుతూ మహిళలు అందరూ అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పథకం లను వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, అన్ని గ్రామసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

వేంపల్లె:నవంబర్ 24:(ప్రభాత వార్త)

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వేంపల్లె మండలం టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సోమవారం ఎగ్రెనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ షబ్బీర్, ఇతరత్రా టిడిపి శ్రేణులతో కలిసి అన్నదాత సుఖిభవ పథకం అమలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖిభవ కింద రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం రైతులను పావులుగా వాడుకుని నమ్మించి మోసం చేసినట్లు ఆరోపించారు. సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ఎల్ల వేళలా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు వేమాకుమార్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, నాయకులు డక్కారమేష్, జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ - రైతన్న మీకోసం

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:

బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరు మండలం ప్రభలవీడు గ్రామంలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమంలో సోమవారం టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకొని నేరుగా వారిత

ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ప్రారంభం

రైల్వేకోడూరు నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని ఎంపీడీవో కార్యాల సమీపంలో ఉన్న ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి ముక్కారూపా నందరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న సందర్భంలో ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో నూతనంగా కార్యాలయాన్ని ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ మధ్యన, జేఈ రమేష్, సుబ్రహ్మణ్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగారాజు రవి కుమార్ రాజు, గడికోట సుబ్బరాయుడు, రమణారెడ్డి, ఎంపీడీవో నాగిరెడ్డి, తాసిల్దార్ అమర్నాథ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం కార్యక్రమం

తొండూరు నవంబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని బూచుపల్లి గ్రామంలో రైతన్న మీకోసం సోమవారం నుండి శనివారం వరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వేలో పాల్గొన్న సిబ్బందికి పలు సూచనలు చేస్తూ రైతు యొక్క సమస్యలను సచివాలయ సిబ్బందికి చెప్పాలన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు నీటిభద్రత, డిమాండు ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడులు మరియు పరిశ్రమల మీద రైతన్న మీకోసం (సిబ్బంది) రైతులకు తెలియజేసి రైతుల నుండి సమస్యలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిని రమాదేవి, ఏపీవో, వీఆర్వోలు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఏపీసీఎన్ఎఫ్, రైతులు పాల్గొన్నారు.

బలిజపల్లెలో రైతన్న మీకోసం

చిన్నమండెం నవంబర్జి 24 ప్రభాతవార్త:

మండలం కేంద్రంలోని బలిజ పల్లిలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ, రైతన్న మీ కోసం వారోత్సవాలలో పాల్గొని ఆర్యస్‌కె సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనెల 24 నుండి 29వ తేదీ వరకు రైతన్న మీకోసం వారోత్సవాలను అన్ని రైతు సేవా కేంద్రాలలోని సిబ్బంది ప్రతి రైతు కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం ద్వారా అందించిన వ్యవసాయ, అనుబంధ శాఖల ప్రభుత్వ పథకాలను తెలిపి, రైతుల కోసం 5 పంచ సూత్రాలపై రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శినారాయణ, డీపీఎం ఎపిసిఎన్ఎఫ్ వెంకట మోహన్, మండల వ్యవసాయ అధికారి గీతా, ఎంపీడీఓ ఆదినారాయణ, నవంత్త్ని, ఆర్.ఎస్.కె సిబ్బంది, టీం సభ్యులు, జేబీఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపికైన పెనగలూరు విద్యార్థి

పెనగలూరు నవంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్నటువంటి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఈనెల 26 వ తేదీన జరిగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో నిర్వహించే మాక్ అసెంబ్లీలో పాల్గొనుటకు మండలంలోని తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్ నూర్ ఆయుషా ఎంపికైనది. ఈ సందర్భంగా నూర్ ఆయూషా జిల్లా మొత్తం మీద ఎంపికైన 6 మందిలో ఒకరు కావడం గర్వకారణం అని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

సిపిఆర్‌తో ఆగిన గుండెకు ఊపిరి పోయండి

తంబళ్లపల్లె నవంబర్ 24 ప్రభాతవార్త ః

అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి సిపిఆర్‌తో ఆగిన గుండెకు ఊపిరి పోయాలని డాక్టర్ రమేష్‌నాథ్ పిలుపునిచ్చారు. సోమవారం ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ రత్నశేఖర్ విద్యార్థులకు సిపిఆర్‌పై ప్రథమ చికిత్స ప్రాక్టికల్‌గా చేసి వివరించారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎంతోమంది సిపిఆర్‌పై అవగాహన లేక ప్రాణాలు కోల్పోయారని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ నాగరాజు, అసిస్టెంట్ ట్రైనింగ్ అధికారి అశోక్, లెక్చరర్ చౌడయ్య, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సిరాజ్, సునీల్, అబ్దుల్లా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఆర్‌పాలసీ, ఎంటిఎస్ అమలు చేయాలి

ఎడ్యుకేషన్ నవంబర్ 24 ప్రభాతవార్త :

సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌జీఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినా ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ జీతాలతో, మరియు సరైన హెచ్ఆర్ విధానం లేకుండా ఉద్యోగులు కష్టాల్లో ఉన్నారన్నారు. హెచ్.ఆర్‌పాలసీ అమలు, మినిమం అఫ్ టైం స్కిల్ అమలు చేయాలని కోరారు. సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. పై సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 10 తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రకటించారు. అన్ని జిల్లాల సమగ్ర శిక్షా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని న్యాయమైన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు.

వైయస్సార్ కార్యకర్తలలో నూతన ఉత్సాహం

ముద్దనూరు, నవంబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని వేల్పుచర్ల గ్రామ పంచాయతీకి చెందిన వైయస్సార్సీపి కార్యకర్తలు సోమవారం నాడు జమ్మలమడుగు నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్తగా నియమితులైన సందర్భంగా వేల్పుచర్ల గ్రామానికి చెందిన శిరియపురెడ్డి మణికంఠ రెడ్డి మండల ఉపాధ్యక్షులు శిరియపురెడ్డి నాగలింగ రెడ్డి మరియు సుధాకర్ గౌడ్,చంద్ర, శ్రీను, నీలకంఠరెడ్డి, శివ శంకర్ యాదవ్ మరియు కార్యకర్తలు పార్టి కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైయస్సార్ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కూటమినేతలు వైయస్సార్ కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎవరు భయపడవలసిన అవసరం లేదని ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటాననిధైర్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

కొయ్య బొమ్మల తయారీ కరణకు ప్రాధాన్యత

రైల్వేకోడూరు నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని ప్రాంతంలో సెట్టిగుంట ప్రాంతంలో కొయ్య బొమ్మల తయారీ కరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించేందుకు కళాకారులకు ప్రోత్సహకాన్ని అందిస్తున్నదని సిసిఎఫ్ మూర్తి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు మండలంలోని తయారీ కరణకు ఆయన ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేసేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో అటవీ శాఖ సంబంధిత కళాకారులకు ఎంతో ప్రోత్సహతాన్ని ఇస్తూ వారిని మరింత ఉన్నత స్థాయికి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కళాకారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డిఎఫ్ఓ జనార్దన్ సింగ్, కోడూరు అటవీ శాఖ రేంజర్ పి ఎ శ్యాం సుందర్, డిఆర్ఓ గురవయ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుడు అనుమతి లేనిదే మందులు వాడటం ప్రమాదకరం

బద్వేలు అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త

చిన్నచిన్న జబ్బులకు ఎక్కువ మోతాదులో యాంటీబయటిక్ మందులను వాడటం, అలాగే వైద్యుడు అనుమతి లేకుండా తీసుకున్నట్లయితే ప్రమాదకరమని, తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్‌కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో సోమవారం తిమ్మరాజుపల్లె పాఠశాలలో ప్రపంచ AMR అవగాహన వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, మన శరీరంలో కూడా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ మందులు త్వరగా బాగవ్వాలని స్వంతంగా వాడినట్లయితే, మన శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, అనారోగ్యం కలుగుతుందన్నారు. వ్యాధిని బట్టి వైద్యుడు మందులను రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం నారాయణమ్మ, నాగలక్షి్మ, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా వాసుదేవాచారి

తొండూరు నవంబర్ 25 ప్రభాతవార్త:

భారత అభ్యుదయ వేదిక జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం సోమవారం ఎస్టియు భవన్‌లో జరిగింది. సామాజిక సేవా పట్ల నిబద్ధత, ప్రజావ్యవహారాల్లో చురుకైన పాత్ర, వేదిక కార్యకలాపాల్లో నిరంతరంగా చూపుతున్న కృషిని గుర్తించిన సంఘం, తొండూరు వాసి వాసుదేవాచారిని జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం అభ్యుదయ వేదిక నిబద్ధంగా పని చేస్తున్నదని తెలిపారు. ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కారాల దిశగా పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

స్మశానానికి రహదారి ఏర్పాటు చేయండి

సిద్ధవటం నవంబర్ 24 ప్రభాతవార్త

స్మశాన వాటిక రహదారి ఏర్పాటు చేయాలని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించారు. మండలంలోని మాధవరం,1 ఆలీనగర్ గ్రామంలో నివాసం ఉన్న మైనారిటీ సామాజిక వర్గానికి స్మశానంకు వెళ్లే రహదారి కూడా లేదని మండల తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మైనార్టీ నేత షేక్ మస్తాన్ మాట్లాడుతూ మైనార్టీలు మృతి చెందితే స్మశానానికి వెళ్లే రహదారి లేక రైలు పట్టాలపై నుండి వెళ్తున్నామని, రహదారి ఏర్పాటు కొరకై చమర్తి జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లామన్నారు. టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజల సమస్య పరిష్కారం కోసం మరోసారి టిడిపి జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి, మాధవరం టిడిపి నేత రాజారాం, అక్కశెట్టి మణి, భవనాసి పవన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

జలవనరులశాఖా మంత్రికి బివైఎస్ ఫిర్యాదు

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త :

మంత్రికి విన్నవిస్తున్న దృశ్యం

మదనపల్లె పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువులు, బఫర్‌జోన్‌లు, నీటి కాలువల, నీటి ప్రవాహాలపై ఉన్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. సోమవారం పునిత్ చెరువుల ఆక్రమణలపై జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడును కలసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కోమిటివానిచెరువు, తట్టివారిపల్లె చెరువు, కురవంక, బాపనకాలువ, స్వామిచెరువు వంటి ప్రధాన నీటి వనరులు ఉన్న వాటిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని మంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. బఫర్‌జోన్‌తో పాటు నీటి కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతోనే మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి వీటిపై చర్యలు తీసుకొంటానని తెలపడం జరిగిందన్నారు.

ఘనంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ ప్రమాణస్వీకారం

ఎమ్మెల్యే సమక్షంలో కొలువుదీరిన పాలకవర్గం

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త :



ఛైర్మెన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ గంగారపు నవీన్ కుమార్‌చౌదరి ప్రమాణ స్వీకారం హట్టహాసంగా జరిగింది. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సమక్షంలో ఛైర్మెన్‌తో పాటు 9మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ కమిటీ ఛైర్మెన్, కమిటీ సభ్యులను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి పాలకవర్గం ఏర్పాటు కావడం సంతోషమన్నారు. ఛైర్మెన్ హోయాంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాక్షించారు. ఛైర్మెన్ నవీన్‌చౌదరి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు, ఆర్‌జె.వెంకటేష్, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ విద్యాసాగర్, రామాంజనేయులు, బిల్డింగ్ సొసైటి అధ్యక్షులు షంషీర్, దారం అనిత, బోర్‌వెల్ సుధాకర్, డైరెక్టర్ ఆర్‌కె.రామక్రిష్ణ, రైస్‌మిల్ శశి, బోర్‌వెల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు విజయారెడ్డి తల్లి మృతి

రామసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని ఆర్ సదింపల్లి గ్రామపంచాయతీ పంచాయతీ ఆర్ కమతంపల్లికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు విజయారెడ్డి తల్లి రెడ్డెమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మండల వైసీపీ కన్వీనర్ కేశవ రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గెవన్న, సి హెచ్ ప్రకాష్, రాధరెడ్డి వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా

రాజంపేట, నవంబర్24 ప్రభాతవార్త

సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా ధర్నా చేస్తున్న వీఆర్ఏలు

విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్,వీఆర్ఏ, గ్రామ సేవకులు సమస్యల పరిష్కరించాలని సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం, జిల్లా గౌరవ అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వీఆర్ఏలు దాదాపు 20,000 మంది గౌరవ వేతనంతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వేతనాల పెంచుతామని ఒక్క రూపాయి కూడా పెంచకపోగా, పోరాడి సాధించుకున్న డిఎ, 300 రూపాయలు రికవరీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా వేతనాలుగాని, సమస్యలు పరిష్కరించకపోగా, అదనపు పనులు చేస్తూ, నైట్ డ్యూటీలు, రీసర్వేల కోసం పని చేయించుకుంటున్నారన్నారు. తమకు వచ్చే పదివేల 500లో, పెట్రోల్, భోజనాలకు, ఖర్చు చేసుకోవాల్సి వస్తుందన్నారు. తెలంగాణ మాదిరి పే స్కేల్ అమలు చేయాలని, వాచ్మెన్లు, డ్రైవర్లు, అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్వో ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల ప్రమోషన్ల కోసం 20 శాతం ఉన్న కోటాని 70 శాతానికి పెంచాలని కోరారు. మదనపల్లిలో, వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చారని, రాజంపేట డివిజన్లో కూడా ప్రమోషన్లు ఇవ్వాలని గతంలో సబ్ కలెక్టర్ ఇచ్చిన హామీ ఇంకా అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం, జిల్లా అధ్యక్షులు, మోడీ ప్రసాదు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, డివిజన్ కార్యదర్శిమధు, మల్లీ, బి.సుబ్బరాయుడు, చక్రపాణి, తిరుపాల్, నరసింహులు, పెంచలయ్య, రెడ్డిపల్లిశివయ్య , వెంకటయ్య, రత్నమ్మ , హరీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి బివి రమణ, ఆనిమేటర్ల వివో ఏ ఆనిమేటర్ల జిల్లా సహాయ కార్యదర్శి, నగిరిపాటి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

సివిల్ కేసులో వ్యక్తిని నిర్బంధించడం చట్ట విరుద్ధం

ప్రొద్దుటూరు, నవంబర్ 24, ప్రభాతవార్త

సివిల్ కేసులో బంగారు వ్యాపారి తన కంటి శ్రీనివాసులు పోలీసులు అక్రమంగా నిర్బంధించి హింసించడం దారుణమని బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గీతాశ్రమం వీధిలోని బిసి ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిసి వ్యక్తి, తనికంటి జూవెలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులు, అతని భార్యతో కలిసి ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళ్లే సమయంలో పోలీసులు అతనిని అరెస్టు పేరుతో కిడ్నాప్ చేసి, పట్టణంలోని ఓ ప్రవేట్ స్థలంలో నిర్బదించారని, ఇది పోలీసులు చేసే చర్యేనా అని ప్రశ్నించారు. ఈ విషయంలో తాము సిఐని కలవాలని చూడగా అతను అందుబాటులో లేరన్నారు. ఘటన తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో బాధితులను విడుదల చేయడంతో పాటు వారి ఆస్తి పత్రాలు, షాపు తాళాలు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే ద్వారా సీఎంను కలుస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మడకా సంటేయ్య, కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.

26వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త

నెల 24వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డి యాదవ తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు బుధవారం పది గంటలకు అందరూ హాజరు కావాలని ఆయన తెలిపారు.

అయ్యప్పస్వామిని దర్శించుకున్న రితేష్‌రెడ్డి

గోపవరం. నవంబర్.24. ప్రభాతవార్త.

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నెల్లూరు రోడ్డు బద్వేల్ శ్రీ విజయ గణపతి శ్రీ బాలసుబ్రమణ్య స్వామి శ్రీ అయ్యప్ప స్వామి స్వామి వారిని దర్శించుకున్న తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి రితీష్‌రెడ్డి ఆలయ చైర్మన్ సముద్రాల విజయ్ కుమార్. ఆలయ చైర్మన్ సముద్రాల విజయకుమార్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సూచనలు సలహాలు ఇస్తూ ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు ప్రకటించడం 14 లక్షలు అందించడం జరిగింది. వారికి ఆలయ చైర్మన్ శ్రీ సముద్రాల విజయ్ కుమార్ అలాగే కమిటీ మెంబర్లు ధన్యవాదములు తెలిపారు.

మృతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ

రాజంపేట, నవంబర్24 ప్రభాతవార్త

జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉండి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబ సభ్యులకు పార్టీ కీలక, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు సోమవారం విజయవాడలో చెక్కులను పంపిణీ చేశారు. రాజంపేట మండలంలో జనసేన పార్టీ ప్రారంభం దశనుండి కృషి చేసిన భువనగిరిపల్లి గ్రామ జనసేన కుటుంబ సభ్యుడు కోలాటం నరసింహ, సుజాతను కోల్పోయి వారి కుటుంబానికి జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీ తరుపున అందించిన ఇన్సూరెన్స్ క్రియాశీలక సభ్యత్వం చేయించిన రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ వలన ఈరోజు ఆ కుటుంబానికి ఆర్థికంగా నీలదొక్కుకోవటానికి ఒక వరం అయింది. మరణించిన ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు అతికారి దినేష్, కెవిస్ నరసింహ, హరి, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం

పెద్దమండెం నవంబర్ 24 ప్రభాతవార్త

పెద్దమండెంలో సోమవారం వారపు సంత కావడంతో ద్విచక్ర వాహనాలు ఆటో లు రోడ్డుకు ఇరువైపులా ఉంచడంతో ట్రాఫిక్ కొంతసేపు నిలిచిపోయాయి దీంతో ప్రజలు రాకపోకలకు చివర ఇబ్బంది కలిగింది. కావున వారపు సంతలో పోలీసులు తగు చర్యలు తీసుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని పలువురు కోరారు.

నిబద్ధతగా పనిచేసిన వారికి ప్రాధాన్యత

కురబలకోట, నవంబర్ 24 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు

టిడిపిలో మండల సంస్థాగత ఎన్నికల్లో పార్టీకోసం క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పిస్తామని తంబళ్ళపల్లె నియోజకవర్గ పరిశీలకులు పి.దినేష్‌రెడ్డి అన్నారు. సొమవారం కురబలకోట మండలం గొనివారిపల్లెలోని కళ్యాణ మండపంలో మండల సంస్థాగత ఎన్నికలపై పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ కోసం కష్టపడి, చిత్తశుద్ధితో పనిచేసిన సీనియర్ నాయకులకు మండల సంస్థాగత ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. రీజియన్ ఆర్టీసి ఛైర్మెన్ పూల నాగరాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబ సాధికారిత సర్వేలో 60మందిని ఎంపికచేసి వారికోసం ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఇదివరకు పార్టీ సభ్యత్వం ఉన్నసీనియర్లకు ఇందులో అవకాశం ఉంటుందని తెలిపారు. మండలపార్టీ కన్వీనర్ పదవి కోసం ఆశావహులు దరఖాస్తు చేసుకొన్నారు. అంతేకాకుండా గతంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికల్లో ఏవైనా తప్పిదాలు అనర్హులకు ప్రాధాన్యత కల్పించి ఉంటే తమ దృష్టికి తెస్తే పార్టీ అధిష్టానంకు నివేదిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ నిర్వాహకులు సి.చిట్టిబాబు, మండల నాయకులు సరేంద్రయాదవ్, ఎల్లారెడ్డి, రాఘవరెడ్డి, రుద్రాబాలక్రిష్ణా, శెట్టి సీతారామ్‌బాబు, పూసా మోహన్‌రెడ్డి, తిమ్మరాయుడు, డిఆర్.వెంకటరమణారెడ్డి, వైజి.రమణ, శ్రీనాథ్‌రెడ్డి, వట్టికొండ రెడ్డిశేఖర్, ముస్తాఫా, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్న మీ కోసంను సద్వినియోగం చేసుకోవాలి

కురబలకోట, నవంబర్ 24 ప్రభాతవార్త :

సద్వినియోగం చేసుకో

అర్జీల పట్ల భాధ్యతాయుతంగా స్పందించాలి

కడప, నవంబర్ 24, ప్రభాతవార్త :

అర్జీదారులు, ఫిర్యాదుదారుల సమస్యలపై జిఆర్ఏ (గ్రీవిన్స్ రిడ్రెసల్ అథారిటీ) అధికారి బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంలో స్పందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగ వంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు.ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పొంతన లేని సమాధానాలు అర్జీదారులకు ఇవ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు శాఖాధిపతులు ఎల్లపుడు పై స్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అంది పుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు.అన్ని శాఖల్లో ఫిర్యాదుల పెండెన్సీ నమోదుకు వచ్చే నెల లోపు "0" స్థాయిలోకి వచ్చేలా పునఃపరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిరక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

ఫిర్యాదును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ భావన

రాజంపేట, నవంబర్24 ప్రభాతవార్త

ప్రజా పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను విచారించి తక్షణం పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ లో ఆమె పాల్గొన్నారు. డివిజన్ వ్యాప్తంగా పలు మండలాలకు చెందిన బాధితులు 24 మంది వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పలు సమస్యలకు తక్షణం స్పందించి నేరుగా సబ్ కలెక్టర్ ఆయా మండలాల తాసిల్దార్లతో మాట్లాడారు.

ఈవీ రంగంలో సెక్యూరిటీ తప్పనిసరి

రాజంపేట, నవంబర్24 ప్రభాతవార్త

ఈవీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రిడ్ భద్రత అత్యంత కీలకమని, సెక్యూరిటీ అనేది ఇకపై ఆప్షన్ కాదని తప్పనిసరి అవసరమని ఐఐటీ తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. విక్రమ్ కుమార్ పూడి స్పష్టం చేశారు. భవిష్యత్ స్మార్ట్ ఎనర్జీ సిస్టమ్స్‌లో క్వాంటం భద్రత అనివార్యమని పేర్కొన్నారు. అన్నమాచార్య యూనివర్సిటీలో క్వాంటం-సెక్యూర్ స్మార్ట్ గ్రిడ్లపై జాతీయ స్థాయి ఎఫ్ డిపి సోమవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమాచార్య యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ సాయిబాబాబారెడ్డి, యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ, డా. పి. బాల చెన్నయ్య, ఎఫ్‌డిపి కోఆర్డినేటర్ డా. ఎస్. వేంకటేశ్వర్ల రెడ్డి పాల్గొన్నారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి సెషన్‌లో ఐఐటీ తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. విక్రమ్ కుమార్ పూడి స్మార్ట్ గ్రిడ్లలో పెరుగుతున్న సైబర్ ముప్పులు, క్వాంటం కంప్యూటింగ్ వల్ల ఏర్పడే భవిష్యత్ భద్రతా సవాళ్లు, విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌లలో అవసరమైన క్వాంటం-రెసిస్టెంట్ ఆల్గోరిథమ్స్ ప్రాధాన్యతపై విస్తృతమైన విశ్లేషణాత్మక ఉపన్యాసం అందించారు. ఈవీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రిడ్ భద్రత అత్యంత కీలకమని పేర్కొంటూ, భవిష్యత్ స్మార్ట్ ఎనర్జీ సిస్టమ్స్‌లో క్వాంటం భద్రత అనివార్యమని ఆయన విశదీకరించారు. రెండవ సెషన్‌లో జీఈ సంస్థలో లీడ్ ఇంజనీర్ శివ నాయక్ మాట్లాడుతూ స్మార్ట్ గ్రిడ్స్ అండ్ ఈవీ ఇంటిగ్రేషన్ కాన్సెప్ట్‌లు, అవకాశాలు, సవాళ్ళు అనే అంశంపై పరిశ్రమ-ఆధారిత ప్రాక్టికల్ జ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు స్మార్ట్ గ్రిడ్లలో క్వాంటం సెక్యూరిటీ, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, మరియు ఈవీ ఇంటిగ్రేషన్‌పై అత్యాధునిక సాంకేతిక జ్ఞానం పొందేందుకు మంచి అవకాశం లభించిందని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్, గ్రిడ్ భద్రత మరియు ఈవీ టెక్నాలజీ రంగాలలో నిపుణుల మార్గదర్శనం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

భూసర్వే చేయించి న్యాయం చేయండి

సబ్‌కలెక్టర్‌కు కలికిరి బాధితుడు విన్నపం

సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న బాధితుడు

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త :

తమ భూమి సర్వే చేయించి న్యాయం చేయాలంటూ కలికిరికి చెందిన మహబూబ్‌సాబ్ కుమారుడు బావాజి సోమవారం సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణికి విన్నవించుకొన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం కలికిరి క్రాస్‌రోడ్డు ఎస్‌బిఐ వీధిలో కాపురం ఉన్న తనకు సర్వేనెంబర్ 598-3లో ఆరు ఎకరాల భూమి ఉండేదన్నారు. గతంలో ప్రభుత్వం హార్టికల్చర్ కళాశాల భవన నిర్మాణాల కోసం 5ఎకరాలను తమ వద్దనుంచి తీసుకొందన్నారు. మిగిలిన ఎకరా భూమి సర్వే చేయించి చూపించాల్సిందిగా పలుమార్లు రెవెన్యూ, సర్వేయర్ల వెంట తిరిగినా ప్రయోజనం లేకపోయిందన్నారు. స్థానికంగా ఉన్న సర్వేయర్‌కు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో న్యాయం కోసం సబ్‌కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న సర్వేయర్లు తమ భూమి సర్వే చేయాలంటే లంచం అడుగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సర్వేయర్ ద్వారా తమ భూమిని చూపించి న్యాయం చేయాల్సిందిగా ఆయన విన్నవించారు. ఆయనతో పాటు డివిజన్‌లోని పలువురు భూసమస్యలపై సబ్‌కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది. ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని తెలిపారు.

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ క్యాంపు

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏడు రోజులు పాటు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. ఒంటిమిట్ట గ్రామంలో ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల్లో అవగాహన, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ప్రతిఏటా నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఏడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, హెచ్ఓడి విభాగాదిపతి డాక్టర్ పి.అమరనాథ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతును రాజు చేసేది టిడిపి ప్రభుత్వమే

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 24 ప్రభాతవార్త

రైతులు రాజు చేసేది ఒక టిడిపి ప్రభుత్వంలో మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్ర గోల రెడ్డయ్య యాదవ్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ లు పేర్కొన్నారు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం దప్పేపల్లి దున్నపాడు మద్దిరేవుల గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తెలుగు ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు ద్వారా వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వారన్నారు రాయచోటి నియోజకవర్గం లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలానికి వెలుగల్లు ప్రాజెక్టు నుంచి సాగునీరు తాగునీరు అందించిన ఘనత మండిపల్లి దేని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజకుమారి ఉద్యానవన శాఖ అధికారి సింధూరి మాజీ మండల మైనార్టీ యువ నాయకుడు షేక్ ఆరిఫ్ మండల టిడిపి మాజీ అధ్యక్షుడు శంకరపు జయరాం ,బాబుల్ రెడ్డి , సర్పంచ్ కేశవులు లక్ష్మీనారాయణ , చెరువు సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి వీఆర్వో వెంకోజిరావు కావాలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

పట్టణంలోని వైఎంఆర్ కాలనీ నందు ఎల్సిడిసీ కృష్ణ వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో బాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే ను వైద్యధికారి నల్లబల్లి హిమబిందు పర్య వేక్షంచి వ్యాధి లక్షణాలు కలవారిని ప్రాథమిక దశలో గుర్తించి అంగవైకల్యం రాకుండా కాపాడాలని తెలిపారు. శరీరంపై స్వర్శ లేనిరాగి రంగు మచ్చలు, చేతులు, పాదాలు, నరాలు తిమ్మిర్లు, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం వంటి లక్షణాలు ఉన్నాయని అడుగుతూ అనుమానితులను గుర్తించి రెఫర్ చేయడం జరుగుతుందన్నారు.అలాగే ప్రైమరీ మెడికల్ ఆఫీసర్ శివశంకరయ్య మాట్లాడుతూ ఎల్సిడీసీ ఈనెల 17నుండి 30 వ తేది వరకు ఇంటింటా సర్వే పట్టణం అంతా జరుగుతుందన్నారు. ఈ సర్వే లో వ్యాధి లక్షణాలు కల వారిని గుర్తించి నమోదు చేసుకొని ఉచితంగా ప్రభుత్వం మందులు ఇస్తుందని తెలిపారు. సర్వేలో ఆశాలకు తగు సూచనలు ఇచ్చి అనంతరం పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి శోభారాణి, సిఓఎంవి సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీ పద్మావతి, ఆశలు పుష్పావతి, మల్లేశ్వరీ వాలంటీర్లు పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప భక్తులు

రామసముద్రం నవంబర్ 24ప్రభాతవార్త

రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామ అయ్యప్ప భక్తులు మాలధరించిన స్వాములు శబరిమలైకు సోమవారం బయలుదేరారు. 41రోజులు మండల దీక్ష చేసి స్వామి దర్శనం కోసం బయలుదేరారు. వీరికి గురుస్వామి రెడ్డెప్ప అయ్యప్ప స్వాములకు నియమ నిష్టలతో ఇరుముడి కట్టి సుమారు 20మంది స్వాములకు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి స్వాములకు కొబ్బరికాయలో నెయ్యి, బియ్యం పూజ సామాగ్రిలు వేసి నల్లటి వస్త్రంలో ఇరుముడి కట్టి అయ్యప్ప స్వాములు శబరి మలైకి బయలుదేరిన స్వాములు గురుస్వామి మునిబోయిన రెడ్డెప్ప, మంజునాథ్, విఆర్ఏ హరినాథ్, కృపాకర్, శివాచారి, హరీష్, వెంకటరమణ గౌడ్, తిరుపతి నాయుడు, చిన్ని, సుబ్రహ్మణ్యం, మోహన్ కుమార్, ఊటుగొల్లపల్లె శ్రీనాథ్ ప్రభాకర్,హరి తదితరులు స్వామి దర్శనం కోసం తరలివెళ్లారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలి

కడప కార్పొరేషన్ నవంబర్ 24 ప్రభాతవార్త:

ప్రతి ఇంట్లోనూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే క్లాప్ ఆటోకు అందించాలని, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దటానికి నగరంలోని ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ప్రజా వైద్యాధికారి సౌదా గిరి రమేష్ అన్నారు. సోమవారం కడప నగర పర్యటనలో భాగంగా 9 వ డివిజన్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మహిళలతో మాట్లాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే అందరీ సహకారం అవసరమన్నారు.. మన చుట్టుపక్కల ప్రదేశాలలో ఇంట్లో చెత్త విసిరి వేయకుండా ఇంటి వద్దకు వస్తున్న శానిటరీ వాళ్లకు అందించాలని కోరారు. ఇంటి వద్ద ఉన్న సైడ్ కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయరాదన్నారు.ఈ కార్యక్రమంలో సేనిటరీ ఇన్స్పెక్టర్ లు, సానిటరీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై సమీక్ష సమావేశం

బద్వేలు అర్బన్ ,నవంబర్ 24 ,ప్రభాతవార్త

పట్టణంలో నెలకొన్న పలు రకాల సమస్యలపై శానిటేషన్ సెక్రటరీలతో మున్సిపల్ చైర్మన్ నరసింహారెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో బాగంగా డోర్ టు డోర్ కలెక్షన్ తో పాటు ఎక్కడా కూడా శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు .శానిటేషన్ సెక్రటరీ లు వార్డులలో తిరుగుతూ ఉండాలని విధుల్లో అలసత్వం వహించరాదని తెలిపారు . ప్రతి షాప్ కు ట్రేడ్ లైసెన్స్ తప్పక ఉండాలని తెలిపారు. సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.

రైతన్న మీకోసంలో జిల్లా వ్యవసాయ అధికారి

మైదుకూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:

మండలంలోని అన్నలూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రనాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడిఏ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు 5విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ అమలు చేపట్టారని అందులో నీటి భద్రత (రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎగరాకు సాధ్యమైనంత వరకు సాగునీటిని అందించే దిశగా ప్రాజెక్టులు చేపడుతున్నామని),డిమాండ్ ఆధారిత పంటలు (మారుతున్న కాలం కొద్ది మనం సాగు చేసే పంటలు కూడా మారాలని రాగులు, జొన్నలు మరియు కొర్రలు వంటి చిరుధాన్యాలకు డిమాండ్ బాగా ఉందని రైతులు వాటి సాగించే దిశలో కూడా ఆలోచించాలని సూచించారు), అగ్రిటెక్ (టెక్నాలజీ పరంగా ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి వచ్చే సేవలు అందించాలన్న ముఖ్య లక్ష్యంతో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఏపి ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో భాగంగా యూనిక్ ఐడీలను న మోదు చేశారని ఎవరైనా చేయించుకోని వారు ఉంటే మీ సమీపం లోని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి చేయించు కోగలరని ఇకనుంచి ప్రభుత్వం చేపట్టే ఏ పథకం అయినా ఈ ఫార్మర్ మినిస్ట్రీ యూనిక్ ఐడి ల ద్వారానే చేస్తారని తెలి యజేయడం జరిగింది),ఫుడ్ ప్రాసెసింగ్ (రైతులకు సాగు చేసిన పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీని కోసం ప్రభుత్వం వారు 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఆమోదం కొరకు రెడీగా ఉన్నాయని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం నుంచి మద్దతు (ఇందులో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంలా అన్నదాత

సుఖీభవ మరియు పీఎం కిసాన్ కింద రెండు విడుదల్లో ఒక్కొక్కరికి 14న 46 లక్షల 86వేల 838 మంది రైతు కుటుంబాలకు మొత్తం 6310 కోట్లు ఇచ్చామని అలాగే ప్రకృతి ద్వారా నష్టపోయిన రైతులకు ఉపశమనంగా ప్రధాన పంటలకు సుమారు 8000 వరకు నష్టపరిహాన్ని ప్రత్యేకంగా పెంచామని అలాగే అప్పటి మార్కెట్ ధరను బట్టి ప్రభుత్వం వారు ఎప్పటికప్పుడుకి తగు చర్యలు తీసుకుంటూ మద్దతు ధర గురించి చర్యలు తీసుకుంటున్నారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి, మండల తహసిల్దార్ రాజసింహ నరేంద్ర, సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయితీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ

సంబేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త

క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమంలో మండలంలోని ప్రతి పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చేదిద్దడమే మన అందరి ముందున్న ముఖ్య లక్ష్యం అని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ తెలియజేశారు . శుక్రవారం మండలంలోని దేవపట్ల సచివాలయ పరిధిలో గ్రీన్ అంబాసిడర్లకు చెత్తను సేకరించే విధానంపై శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద గ్రీన్ అంబాసిడర్ లు చెత్తను సేకరించాలన్నారు పొడి చెత్త తడి చెత్తను వేరువేరుగా చేసుకుని సేకరించుకోవాలన్నారు ప్రతి ఇంటికి చెత్త బుట్టలను అందజేసి వాటి ద్వారా చెత్తను సేకరించాలన్నారు. గ్రామంలోని ఏదో ఒక పల్లెలో ప్రతిరోజు గ్రీన్ గార్డ్స్ గ్రీన్ అంబాసిడర్లు తమ పనుల్లో నెమగ్నమై ఉండాలన్నారు . నవంబర్ 20 నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేడ దిబ్బలు చెత్తాచెదారం నివాస ప్రాంతాలకు దగ్గరగా లేకుండా చూడాలని సూచించారు. వీధుల్లో నీరు నిల్వ లేకుండా చూడడం ద్వారా దోమలు బెడద జ్వరాల బారి నుండి మనల్ని మనము రక్షించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సునీల్, ఏడి కరిముల్లా బేగం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి

రాయచోటి నవంబర్ 24 ప్రభాతవార్త

పట్టణంలోనే మదనపల్లి రోడ్ ఏజీ గార్డెన్ ప్రజలకు శాశ్వత త్రాగునీటి బోర్‌ను టిడిపి నాయకులు మడితాటి శ్రీనివాసులురెడ్డితో కలిసి సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నూతన మోటార్ బిగించి గ్రామ ప్రజలకు నీటిని అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏజి గార్డెన్ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని పట్టణ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీటిని అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చెప్పటడం జరుగుతుందన్నారు. మంత్రికి ఏజి గార్డెన్ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయుడు కాలనీ టిడిపి నాయకుడు రంజిత్, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడమే లక్ష్యం

రాయచోటి నవంబర్ 24 ప్రభాతవార్త

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి బేస్ లైన్ సర్వేను చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాలోని 3689 ప్రాథమిక పాఠశాలల్లో 1,11, 587 మంది విద్యార్థులకు అమలవుతున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసిపై బేస్ లైన్ సర్వే లీప్(లర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్) యాప్ ద్వారా సోమవారం నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే లో డైట్ విద్యార్థులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ పాల్గొంటున్నారన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ సర్వే ద్వారా పాఠశాల స్థాయి నుండి జిల్లా స్థాయిలలో సమగ్ర డేటా సేకరించబడుతుందన్నారు. దీని ద్వారా ఏ విద్యార్థి ఏ నైపుణ్యంలో బలహీనత కలిగి ఉన్నాడో, ఏ పాఠశాలలో వెనుకబడిన వారుసంఖ్య ఎక్కువగా ఉందో, ఏ టీచర్లకు శిక్షణ అవసరమో ప్రభుత్వం ఖచ్చితంగా గుర్తించగలదన్నారు. ఈ సమాచారం ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా రీమిడియల్ బోధన, ప్రత్యేక శిక్షణలు విద్యా నాణ్యత మెరుగుదల చర్యలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాయచోటి మండలం అబ్బవరం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం రాష్ట్రంలోని ప్రతి 1-5 తరగతి విద్యార్థి పాఠ్యపుస్తకాన్ని సులభంగా చదవగలగడం, గణితంలో ప్రాథమిక లెక్కలు చేయగలగడం, తద్వారా 6వ తరగతి నుంచి ఉన్నత తరగతుల్లో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగేలా చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో చాత్రోపాధ్యాయిని సాగరిక, సి ఆర్ పి విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయిని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పేద విద్యార్థులకు రవాణా భత్యం

పీలేరు, నవంబర్ 24 ప్రభాతవార్త;

అన్నమయ్య జిల్లాలో పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థుల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాంతీయ విద్యార్థులు పాఠశాలలకు సులభంగా చేరుకునేందుకు చేయూతగా రవాణా భత్యం మంజూరు చేసింది. ఈ మేరకు మొత్తం 3,039 మంది విద్యార్థులకు తొలివిడతగా ఒక్కో విద్యార్థికి రూ. 3,000 చొప్పున నిధులను విడుదల చేసింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తూ, పాఠశాలలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులు విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేయబడుతున్నాయి. దీంతో రవాణా ఖర్చులు తగ్గి, విద్యార్థులు నిరంతర విద్యలో కొనసాగేందుకు ఇది దోహదం కానుందని అధికారులు పేర్కొన్నారు. ఈ వివరాలను అన్నమయ్య జిల్లా సాధారణ పరీక్షా మండలి (డి.సి.ఈ.బి) కార్యదర్శి తాటిపర్తి గంగాధరం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రవాణా సౌకర్యాల లేమి వల్ల పాఠశాలకు రాకపోకలో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఉపయుక్తంగా ఉండబోతోందని ఆయన అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచడం, డ్రాప్‌ఔట్ రేటు తగ్గించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలియజేశారు.

సేవలకు గుర్తింపు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వంకెల పెద్ద పోలిరెడ్డి

బద్వేల్ అర్బన్ నవంబర్ 24 ప్రభాతవార్త :

బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా సహకారంతో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉ